



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను


తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 351 | ఆగస్టు 22 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-

# కరెంట్ కట్‌కట్

## రైతుల తిప్పలు పట్టని ప్రభుత్వం

- పొలాలకు విద్యుత్ ఎప్పుడొస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి
- 24 గంటల విద్యుత్ హుళక్కేనా?
- వ్యవసాయానికి 10 నుంచి 12 గంటలే విద్యుత్ సరఫరా
- గంటల తరబడి కోతలతో సాగు కష్టాలు

**మన దునియా,సిద్దిపేట రాఘవాపూర్:ఆగస్టు 21**

సిద్ధిపేట మండలం రాఘవాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఈనెల 5న బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని లాగ్ బుక్‌ను పరిశీలించారు. ఆ సమయంలో వ్యవసాయ రంగానికి కేవలం 10 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతున్నట్లు రికార్డయ్యింది. మొత్తంగా రోజుకు సరాసరిగా 10 నుంచి 12 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. వచ్చే కరెంట్ కూడా తరుచూ ట్రిప్ అవుతున్నది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు గమనించారు. కరెంట్ సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నామని రైతులు ఎమ్మెల్యే హరీశ్‌రావుకు మొరపెట్టుకున్నారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 4న విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులు, అఖిల పక్షం నాయకులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా ఫ్లకార్డులతో నిరసన ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ సమస్య రోజురోజుకూ జఠిలమవుతున్నదని రైతులు ఆరోపించారు. అక్కన్నపేట మండలంలో పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఇలా సిద్దిపేట జిల్లాలోని అన్ని మండలాల్లో కరెంట్ కోతలపై రైతులు మండిపడుతున్నారు.

సిద్దిపేట, ఆగస్టు 20:: ఉమ్మడి మెదక్ జిల్లాలో విద్యుత్ సమస్యలు నెలకొన్నాయి. అప్రకటిత విద్యుత్ కోతలతో తరుచూ మోటర్లు కాలుతున్నాయి. పెట్టుబడుల భారం.. ప్రకృతి పరిస్థితుల అనిశ్చితి.. విద్యుత్ సరఫరాలో అంతరాయం.. ఇలా రైతులపై ఒత్తిడి పెరుగుతున్నది. పంటకు నీళ్లు లేకపోతే రైతు పెట్టుబడి నేలపాలవుతుంది. ఉమ్మడి జిల్లాలో విద్యుత్ కష్టాలు రైతాంగాన్ని వెంటాడుతున్నాయి. పంటలకు నీరు అందించేందుకు బోర్లు, వ్యవసాయ మోటర్లపై ఆధారపడుతున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నారు.

రోజుకు 24 గంటల ఉచిత విద్యుత్ ఉత్త మాటే అయ్యిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం 10 నుంచి 12 గంటలు మాత్రమే కరెంట్ వస్తున్నదని, అది కూడా తరుచూ ట్రిప్ అవుతున్నదని రైతులు వాపోతున్నారు. సిద్దిపేట జిల్లాలో 1,73,530, మెదక్ జిల్లాలో 1,09,152 సంగారెడ్డి జిల్లాలో 1,06,061 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందింది. దీంతో రాత్రింబవళ్లు మోటర్లు నడుపుకొనే అవకాశం లభించింది. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ



(మిగతా 2వ పేజీలో..)

## కుమార్తె వ్యాఖ్యల వివాదం.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మాట్లాడతానన్న కొండా సురేఖ

- క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చానన్న కొండా సురేఖ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాకే పూర్తి వివరాలు వెల్లడిస్తానని స్పష్టీకరణ
- కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని ఇప్పటికే లేఖలో పేర్కొన్న మంత్రి
- ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎం, కాంగ్రెస్ అధిష్ఠానం

తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ జారీ చేసిన షోకాజ్ నోటీసుపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఈ విషయంపై తాను చెప్పాల్సింది ఇప్పటికే క్రమశిక్షణ కమిటీకి వివరించానని, ప్రస్తుతం మీడియా ముందు మాట్లాడేదేమీ లేదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


(మిగతా 2వ పేజీలో..)



## నా టార్గెట్ రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ కాదు: కొండా సుస్మిత సంచలన వ్యాఖ్యలు

- సోనియా, రాహుల్, ప్రియాంకపై గౌరవం ఉందన్న సుస్మిత
- రేవంత్, ఆయన కుటుంబం అవినీతికి పాల్పడుతోందని ఆరోపణ
- ‘టికెట్ నిర్ణయించడానికి సీఎం ఎవరు?’ అని ప్రశ్న
- స్వతంత్రంగా పోటీ చేసేందుకు సిద్ధమని ప్రకటన
- పరకాల నుంచి పోటీ చేయడం ఖాయమని వెల్లడి

మంత్రి కొండా సురేఖ కుమార్తె



(మిగతా 2వ పేజీలో..)

## పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా.. పెల్లెట్ గన్ బాధితుడితో కలిసి ఎఫ్ఐఆర్ కోసం డిమాండ్

- పెల్లెట్ గన్ బాధితుడితో పోలీస్ స్టేషన్‌కు రాహుల్ గాంధీ
- జులై 20 నిరసనల్లో పెల్లెట్లు తగిలాయని యువకుడి ఆరోపణ
- పెల్లెట్ గన్స్ వాడలేదని ఢిల్లీ పోలీసుల వాదన

పెల్లెట్ గన్ గాయాల వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలో ఆందోళనకు దిగారు. జులై 20న జరిగిన జెన్-జీ విద్యార్థుల

(మిగతా 2వ పేజీలో..)



## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు అందుకే అనుమతి ఇవ్వలేదు.. విదేశాంగ శాఖ క్లారిటీ

- రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు ఎంఈఏ అనుమతి నిరాకరణ
- పర్యటన కార్యక్రమం హోదాకు, ఉద్దేశానికి తగినట్లు లేదని కేంద్రం స్పష్టీకరణ
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి
- అమెరికా పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని సీఎంవో ప్రకటన
- ప్రస్తుతం లండన్‌లో ఉన్న రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి హోదాకు, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమం లేదని భావించడంతో అమెరికా పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించినట్లు ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలకు రాజకీయ

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## కుమార్తె వ్యాఖ్యల వివాదం.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మాట్లాడతానన్న కొండా సురేఖ

(మొదటి పేజీ తరువాయి)

విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత అన్ని విషయాలపై స్పందిస్తానని ఆమె తెలిపారు.వరంగల్ జిల్లా గీసుకొండలో మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేసిన విమర్శలపై పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే క్రమశిక్షణ కమిటీ కొండా సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనిపై సురేఖ ఇప్పటికే కమిటీకి లిఖితపూర్వక వివరణ ఇచ్చారు. తన కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని, వాటికి తనను బాధ్యురాలిని చేయవద్దని ఆమె ఆ లేఖలో కోరినట్లు సమాచారం. అయితే, ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అంతర్గత వర్గాల్లో ఈ అంశంపై విస్తృత చర్చ జరుగుతోంది. కేవలం నోటీసులతోనే సరిపెట్టకుండా, క్రమశిక్షణా చర్యలు మరింత కఠినంగా ఉండే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి వచ్చిన తర్వాత ఈ వివాదంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా.. పెల్లెట్ గన్ బాధితుడితో కలిసి ఎఫ్ఐఆర్ కోసం డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

నిరసనల్లో పెల్లెట్ గన్ గాయాలయ్యాయని ఆరోపిస్తున్న సాహిల్ లోచాబ్‌ను వెంటబెట్టుకుని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అనంతరం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం బయట బాధితుడితో కలిసి ధర్నాకు కూర్చున్నారు.జులై 20న పరీక్షల పేపర్ లీక్‌లకు నిరసనగా వందలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. 'ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్' (ఆర్ఏఎఫ్) సిబ్బంది పెల్లెట్ గన్స్ ఉపయోగించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఘటనలో గాయపడినట్లు పలువురు నిరసనకారులు చెప్పడంతో పాటు వైద్య నివేదికలు కూడా ఉన్నాయని కాంగ్రెస్ పేర్కొంది.అయితే జులై 20న పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు పలుసార్లు తెలిపారు. ఈ అంశంపై సీఆర్‌పీఎఫ్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. మరోవైపు, గాయపడిన నిరసనకారుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు పెల్లెట్ గన్స్ వాడలేదన్న వాదనపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది.

## ఎమ్మెల్యేలకు ఫ్రీగా కార్లు ఇస్తామన్న సీఎం విజయ్.. వద్దన్న ఉదయనిధి స్టాలిన్

తమిళనాడులో అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే మధ్య వాహనాల కేటాయింపు వ్యవహారం రాజకీయ దుమారానికి దారితీసింది. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరికీ ప్రభుత్వ ఖర్చుతో కార్లు అందజేస్తామని ముఖ్యమంత్రి విజయ్ చేసిన ప్రకటనను డీఎంకే తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదనను తమ పార్టీ తిరస్కరిస్తున్నట్లు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు.శుక్రవారం అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 234 మంది ఎమ్మెల్యేలకు నియోజకవర్గ పనుల నిమిత్తం ప్రభుత్వ వాహనాలు సమకూర్చుతామని ప్రకటించారు. వీటితో పాటు డ్రైవర్, ఇంధనం, నిర్వహణ ఖర్చుల కోసం నెలకు రూ. 75,000 అలవెన్స్ కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆర్థిక నేపథ్యం లేని కొత్త ఎమ్మెల్యేలకు ఇది ఎంతో ఊరటనిస్తుందని, పారదర్శకమైన, అవినీతిరహిత పాలనకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం పేర్కొంది.అయితే, ప్రభుత్వ నిర్ణయంపై డీఎంకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్రం అప్పుల్లో ఉందని పదేపదే చెబుతున్న టీవీకే ప్రభుత్వం, ఇప్పుడు ఎమ్మెల్యేలకు కార్లు పంపిణీ చేయడమేమిటని ఉదయనిధి స్టాలిన్ ప్రశ్నించారు. తమ పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు ఈ కార్లను తీసుకోబోరని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల ఎన్నికల అఫిడవిట్లను పరిశీలించి, సొంత వాహనాలు లేని వారికి మాత్రమే ఈ సౌకర్యం కల్పించాలని ఆయన సూచించారు. డీఎంకే విమర్శలపై మంత్రి ఆధవ్ అర్జున ఘాటుగా స్పందించారు. ఈ పథకం కింద సొంతంగా కారు లేని ఎమ్మెల్యేలకు మాత్రమే వాహనాలు కేటాయిస్తామని ఆయన స్పష్టతనిచ్చారు. ఇది విలాసం కాదని, ప్రజాసేవకు అవసరమైన కనీస సదుపాయమని వ్యాఖ్యానించారు. అనేక బంగ్లాలు ఉన్నప్పటికీ ఉదయనిధి స్టాలిన్ ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఎందుకు నివసిస్తున్నారని ఆయన నిలదీశారు. ముఖ్యంగా చిన్న పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఈ వాహనాలు ఎంతో అవసరమని ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమర్థించుకుంది.



# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు అందుకే అనుమతి ఇవ్వలేదు.. విదేశాంగ శాఖ క్లారిటీ

(మొదటి పేజీ తరువాయి)

అనుమతి ఇచ్చే ముందు వారి కార్యక్రమాలను మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుందని జైస్వాల్ చెప్పారు. సంబంధిత పదవికి, పర్యటన ఉద్దేశానికి తగినట్లుగా కార్యక్రమం ఉండాలని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విషయంలో ఆ ప్రమాణానికి అనుగుణంగా కార్యక్రమం లేదని, అందుకే రాజకీయ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. బ్రిటన్ పర్యటనకు మాత్రం అనుమతి ఇచ్చినట్లు గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. అక్కడి నుంచి అమెరికా వెళ్లి ఆగస్టు 30న హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది. అయితే అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో ఆయన ముందే హైదరాబాద్ చేరుకోనున్నారు. అమెరికా పర్యటనలో ఆయన 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి పెట్టుబడిదారులను కలవాల్సి ఉన్నట్లు తెలంగాణ సీఎంవో వెల్లడించింది. ఈ పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించడంతో పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపింది.

# నా టార్గెట్ రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ కాదు: కొండా సుస్మిత సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కుమార్తె వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ సురేఖ పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో కొండా సుస్మిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కేవలం సీఎం రేవంత్ రెడ్డిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని ఆ వ్యాఖ్యలు చేశానని స్పష్టం చేశారు."సీఎం రేవంత్ రెడ్డి పరకాల వచ్చి రేవూరి ప్రకాశ్ రెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇస్తున్నట్లు ప్రకటించారు. నేను రేవంత్ రెడ్డిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేశాను. పార్టీని కాదు. నాకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మీనాక్షి నటరాజన్‌పై చాలా గౌరవం ఉంది. కానీ, రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబం అవినీతికి పాల్పడుతోంది. అందుకే వారిని టార్గెట్ చేసుకున్నాను. పైగా ఎమ్మెల్యే టికెట్ ఎవరికివ్వాలో నిర్ణయించడానికి ఆయన ఎవరు? సీడబ్ల్యూసీ సమావేశాల వంటి వ్యవస్థ ఉంది కదా. ఆ ప్రకారంగానే అభ్యర్థులను ప్రకటిస్తారు. నేను అదే ప్రశ్నించాను. నేను స్వతంత్రగా పోటీ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను" అని కొండా సుస్మిత ఓ జాతీయ మీడియా ఛానెల్‌తో మాట్లాడుతూ అన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయమంటూ గీసుకొండలో బుధవారం నాడు సుస్మిత అన్న విషయం తెలిసిందే. ఇటీవల పరకాల బహిరంగ సభలో 'వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలి' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ అలా ఏకపక్షంగా ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. సీఎం సోదరుడు పెట్టిన డొల్ల కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారని ఆరోపించారు. తాను ఎవరికీ భయపడనని.. తన వ్యాఖ్యలపై కౌంటర్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తే సీఎం కుటుంబం అవినీతిని ఒక్కొక్కటిగా బయటపెడతానన్నారు.

# కరెంట్ కట్‌కట్

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం ఎందుకు ఇవ్వడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**కరెంట్ కోసం ఎదురుచూపులు**

వానలు సమయానికి పడకపోతే బోర్లు, బావులు, వ్యవసాయ మోటర్లే రైతులకు ప్రధాన ఆధారం. ఆ సమయంలో విద్యుత్ అప్రకటిత కోతలు రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక అర్ధరాత్రి, అపరాత్రి రైతులు పొలాలకు వెళ్లాల్సి వస్తున్నది. కొన్ని సార్లు పొలాల వద్దే నిద్ర పోవాల్సిన పరిస్థితి. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొని పెట్టుకున్నా సరైన సమయంలో విద్యుత్ సరఫరా లేక నీళ్లు మొక్కలు వాడి పోతుంటే రైతుల బాధలు వర్ణనాతీతం. వరి, పత్తి, కూరగాయలు, ఇతర నీటి ఆధారిత పంటలకు విద్యుత్ సరఫరా అంతరాయం దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.

**పది గంటలు కూడా కరెంట్ రావడం లేదు**

వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రోజుకు కనీసం 10 గంటలు కూడా విద్యుత్ అందడం లేదు. విద్యుత్ వచ్చినా తరుచూ ట్రిప్పింగ్, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, అకస్మాత్తుగా సరఫరా నిలిచిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు చెబుతున్నారు. దీంతో మోటర్లు కాలిపోవడం, మరమ్మతుల కోసం అదనపు ఖర్చు చేయాల్సి వస్తున్నదని, ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు పెరిగాయని రైతులు వాపోతున్నారు. విద్యుత్ సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉన్నది.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన.. తెలంగాణలో 28 వరకు వానలు!

**బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడనం**

**తెలంగాణాలోని 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

**ఏపీలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు**

**కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావం కారణంగా తెలంగాణలో నేటి (ఆగస్టు 21) నుంచి ఈ నెల 28వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ప్రధానంగా అదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏలూరు, పోలవరం ప్రాంతాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగిలిన కోస్తా జిల్లాల్లో చెదురుమదురు జల్లులు పడతాయని వివరించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.



# రిజర్వేషన్ కలిసొస్తే.. పొనకల్ ఎంపీటీసీగా బరిలోకి!

**పుత్తూరి శ్రీనివాస్ ధీమా.. స్థానికంగా ఆసక్తికరంగా మారిన రాజకీయ చర్చ**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం;ఆగస్టు 21:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ గ్రామంలో రాజకీయ సందడి నెలకొంది. ప్రముఖ వ్యాపారవేత్త, యువ నాయకుడు పుత్తూరి శ్రీనివాస్ ఎంపీటీసీగా ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఎంపీటీసీ స్థానానికి రిజర్వేషన్ తనకు అనుకూలంగా వస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు శ్రీనివాస్ తన సన్నిహితుల వద్ద ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం.వ్యాపార రంగంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న శ్రీనివాస్.. గ్రామంలోని యువతతో పాటు వివిధ వర్గాల ప్రజలతో సన్నిహితంగా ఉంటూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. "ప్రజల కోసం.. ప్రగతి కోసం.. పొనకల్ కోసం" అనే నినాదంతో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై అవగాహనతో పాటు యువతకు ప్రాధాన్యత ఇవ్వడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యాలుగా శ్రీనివాస్ భావిస్తున్నట్లు సమాచారం. "యువకుడు.. వ్యాపారవేత్త.. ప్రజల మనిషి"లిగా గ్రామంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న శ్రీనివాస్ రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారనే ప్రచారం ప్రస్తుతం పొనకల్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా యువతలో ఆయనకు ఉన్న పరిచయాలు, గ్రామస్థులతో ఉన్న సత్సంబంధాలు రాజకీయంగా ఎంతవరకు కలిసొస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ఎంపీటీసీ స్థానానికి రాబోయే రిజర్వేషన్ ఏ విధంగా ఉంటుందనేదే ప్రస్తుతం కీలక అంశంగా మారింది.



రిజర్వేషన్ తనకు అనుకూలంగా వస్తే ఎన్నికల బరిలోకి దిగేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు శ్రీనివాస్ వర్గీయులు చెబుతున్నారు.ఇప్పటికే పొనకల్‌లో స్థానిక రాజకీయ సమీకరణాలు వేడెక్కుతున్న నేపథ్యంలో పుత్తూరి శ్రీనివాస్ ఎంపీటీసీగా పోటీ చేస్తే ఎన్నికల పోరు మరింత రసవత్తరంగా మారే అవకాశం ఉందని స్థానిక రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రిజర్వేషన్ అనుకూలిస్తే ఆయన రాజకీయ అరంగేట్రం ఖాయమవుతుందా? పొనకల్ ప్రజలు ఆయనకు ఏ మేరకు మద్దతు ఇస్తారన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

**"మన గ్రామం -- మన అభ్యర్థి..**

మన అభివృద్ధి -- మన భవిష్యత్తు" అనే నినాదంతో ముందుకు సాగుతున్న పుత్తూరి శ్రీనివాస్ రాజకీయ ప్రవేశం పొనకల్ గ్రామ రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# వైఎస్సార్ పార్టీ ఎంపీ ఇంట్లో ఈడీ సోదాలు!

**మన దునియా,అమరావతి:ఆగస్టు 21**

ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ సీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ఇళ్లు, కార్యాల యాల్లో ఈడీ ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు చేస్తోంది. ఇవాళ తెల్లవారు జాము నుంచి తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరు చోట్ల ఈడీ అధికారులు ఈ సోదాలు జరుపు తోంది. హైదరాబాద్ కోకాపేట, పులివెందు లలోని అవినాష్ రెడ్డి నివాసాలతో పాటుగా ఆయన కార్యాలయా ల్లో సోదాలు చేస్తున్నారు. ప్రధానంగా మనీలాండరింగ్, అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు ఏమైనా ఉన్నాయా? అంటూ ఈడీ ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈడీ అధికారులు కీలక డాక్యుమెంట్ల కోసం వెతుకుతున్నట్లు సమాచారం. అంతేకాదు అవినాశ్ రెడ్డి ఆస్తుల వివరాల ను సేకరిస్తున్నారనే ప్రచారం జరరుగు తోంది.ఎంపీ అవినాశ్ రెడ్డి మాత్రమే కాదు మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు నిందితు ల ఇళ్లలోనూ ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. పులివెం దులలోని దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్ ఇళ్లలోనూ సోదాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. తొండూరు మండలం టి తుమ్మలపల్లిలో ఎర్ర గంగిరెడ్డి నివాసంలో తనిఖీలు జరుగుతున్నాయి. ఇటు పులివెందుల లోని వైఎస్ జగన్ సమీప బంధు సునీల్ రెడ్డి ఇంట్లోనూ ఈడీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఈడీ అధికారులు వేర్వేరు బృందాలుగా ఏర్పడి ఈ తనిఖీలు చేపట్టగా.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# GO 97 ను రద్దు చేయాలని కలెక్టరేట్ ముట్టడి!

**మన దునియా,కరీంనగర్ జిల్లా:ఆగస్టు 21**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల సమస్యల ను పరిష్కరించాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించా లని, జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ను ముట్టడించారు.అనంతరం పోలీసు లు ఆందోళన కారులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించా రు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడు తూ, కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో తీసుకువస్తు న్న విధానాల ద్వారా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను ఐటిఐ, ఏటీసీలతో అనుసం ధానం చేయడం విద్యార్థుల భవిష్య త్తును దెబ్బతీసే నిర్ణ యమని అన్నారు. పాలిటెక్నిక్ విద్య అనేది ప్రత్యేకమైన సాంకేతిక విద్యా వ్యవస్థ అని, దాని ప్రమాణాలను మరింత మెరుగు పరచాల్సిన ప్రభు త్వం అందుకు భిన్నంగా డిప్లమా కోర్సులను ఇతర శిక్షణా కోర్సులతో అనుసంధానం చేయడం సరికాదని అన్నారు. ఈ నిర్ణయం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఉన్నత విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా లలను బలోపేతం చేయాలని, అవసరమైన మౌలిక వసతులు కల్పిం చాలని డిమాండ్ చేశారు.




# 24 గంటల్లోనే మిస్సింగ్ కేసు ఛేదన.. సమ్మక్క, పిల్లలు సేఫ్...!

**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు 21**

అశ్వాపురం: మిస్సైన సమ్మక్కతో పాటు ఆమె పిల్లలను పోలీసులు క్షేమంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించడంతో కథ సుఖాంతమైంది.సమ్మక్క, పిల్లలు కనిపించకుండా పోయిన ఘటనపై కేసు నమోదు చేసుకున్న అశ్వాపురం పోలీసులు కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించి, వారిని సురక్షితంగా గుర్తించడంలో కీలకంగా వ్యవహరించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతో పాటు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి ఆచూకీని గుర్తించిన పోలీసుల పనితీరుపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు."కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలిచి.. 24 గంటల్లోనే ఆచూకీ కనుగొని సురక్షితంగా తీసుకురావడం అభినందనీయం" అంటూ పోలీసులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మిస్సింగ్ కేసు సుఖాంతం కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.




# అడవుల రక్షణతోనే భావితరాలకు భవిష్యత్

**అటవీ హక్కులపై కామన్‌పల్లిలో అవగాహన సదస్సు**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జన్నారం, ఆగస్టు 21:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో అటవీ సంపద పరిరక్షణ, అటవీ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించే సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. అడవులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.అడవుల నరికివేతను అరికట్టి అటవీ సంపదను సంరక్షిస్తేనే పర్యావరణ సమతుల్యత కొనసాగుతుందని పేర్కొన్నారు. అడవులు అందించే స్వచ్ఛమైన గాలి, నీరు, జీవవైవిధ్యం భావితరాలకు అందాలంటే ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అటవీ హక్కుల చట్టం ద్వారా స్థానిక ప్రజలు, గిరిజనులకు లభించే హక్కులపై గ్రామస్తులకు వివరించారు. చట్టబద్ధమైన హక్కులను సద్వినియోగం చేసుకుంటూనే అడవుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అటవీ సంపదను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




# దుర్గం లక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించిన భూక్యా జాన్సన్ నాయక్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా;కడం,ఆగస్టు 21:**


కడం మండలం పెత్తర్‌పూర్ గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మణ్ ఇటీవల గల్ఫ్ దేశంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భం గా దుర్గం లక్ష్మణ్ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన భూక్యా జాన్సన్ నాయక్, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, ఈ విషాద సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కడం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్బిఐ డైరెక్టర్ గా సోమనాథ్!

**మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 21**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ ఛైర్మన్ ఎస్. సోమనాథ్‌ను గురువారం రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డులో సెంట్రల్ బోర్డులో పార్ట్‌టైమ్, నాన్-అఫీషియల్ డైరెక్టర్‌గా నియమించారు. 2025 జనవరిలో ఇస్రో నుంచి పదవీ విరమణ చేసిన సోమనాథ్‌ను, ఆగస్టు 20 -2026 నుంచి అమల్లోకి వచ్చేలా నాలుగేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగు తారని అధికారిక ప్రకటనలో తెలిపారు. అంతరిక్ష కార్యక్రమం లో వివిధ హోదాల్లో సేవలందించిన ఈ ఏరోస్పేస్ ఇంజినీర్, ఇస్రో నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత బెంగళూరు సమీపంలోని లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాల యమైన చాణక్య విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా నియమితులయ్యారు. ఇదిలా ఉండగా, బిలియనీర్ ఆనంద్ మహీంద్రాను కూడా మరో నాలుగేళ్లపాటు సెంట్రల్ బోర్డులో పార్ట్‌టైమ్, నాన్- అఫీషియల్ డైరెక్టర్ గా ఆర్‌బిఐ తిరిగి నియమించినట్లు మరో ప్రకటనలో పేర్కొంది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి వర్షాలు?

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 21**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడ నం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో రాబోయే కొన్ని రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భారత వాతావరణ శాఖ సమాచారం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు నుంచి ఈ నెల 28వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది..ఈ అల్పపీడన ప్రభావ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లోని ప్రాంతీయ వాతావర ణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. ఆదిలా బాద్, కుమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, ములు గు, జయశంకర్ భూపాలపల్లి, జిల్లాలతోపాటు... నిర్మల్, నిజామా బాద్, జగిత్యాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా రైతులు జాగ్రత్తగా ఉండాలని, వర్షాల సమయంలో అనవస రంగా బయ టకు రాకూడదని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మరోవైపు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఈ అల్పపీడన ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా పోలవరం, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వానలు పడతాయని వెల్లడించింది.

# బహిష్కరించక ముందే వెళ్లిపోండి..

- కొండా సురేఖపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం
- సురేఖ వ్యవహారంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల ఆగ్రహం
- రాజగోపాల్ రెడ్డి, చిన్నారెడ్డి లపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం



**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు 21**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు.

సుస్మిత వ్యాఖ్యలపై సురేఖ స్పందించాలి: బీర్ల ఐలయ్య

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు..




# ఇంటర్ విద్యార్థుల పాస్ మెమోలు రెడీ!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 21**

తెలంగాణ ఇంటర్మీడి యట్ విద్యా మండ మార్చి-2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, అలాగే మే-2026 అడ్వాన్స్డ్ సప్లిమెం టరీ పరీక్షల్లో ఉత్తీర్ణు లైన విద్యార్థుల పాస్ సర్టిఫికెట్లలాంగ్ మెమోల పంపిణీకి శ్రీకారం చుట్టింది. జనరల్ , ఒకేషనల్ కోర్సులకు సంబం ధించిన విద్యార్థుల పాస్ సర్టిఫికెట్ల ముద్రణ ప్రక్రియను బోర్డు విజయవంతం గా పూర్తి చేసింది. ఒకటి రెండు రోజుల్లో మెమోలు కళాశాలల కు చేరనున్నాయి, ఉత్తీర్ణులైన విద్యార్థు లు తమ తమ కళా శాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించి సర్టిఫికెట్ల ను స్వీకరించవచ్చని అధికారులు వెల్లడించారు.

**సర్టిఫికేట్లకు భద్రత ప్రమాణాలు**

ఈసారి విద్యా మండలి పాస్ సర్టిఫికెట్ల ముద్రణలో అత్యాధునిక భద్రతా ప్రమాణాలను పాటించింది. నకిలీ డూప్లికేషన్ సర్టిఫికెట్ల తయారీకి లేదా ట్యాంపరింగ్‌కు ఎలాంటి అవకాశం లేకుండా ప్రతి పాస్ సర్టిఫికెట్‌లో 25 ప్రత్యేక భద్రతా ఫీచర్లను చేర్చారు. ముద్రించిన సర్టిఫికెట్ల ను ఇప్పటికే జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారులు , నోడల్ అధికారులకు అప్పగించారు. జిల్లా అధికారుల పర్యవే క్షణలో ఈ సర్టిఫికెట్ల ను సంబంధిత జూని యర్



కళాశాలల ప్రిన్సిపాళ్లకు చేరుస్తున్నారు. విద్యార్థులు నేరుగా తమ కాలేజీల వద్దకు వెళ్లి ఒరిజినల్ మెమో లను తీసుకోవాలని ఇంటర్ బోర్డు సూచిం చింది. పరీక్షల్లో ప్రతిభ చాటి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థు లకు, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసింది.

# నేడు హైదరాబాద్ కు మాజీ సీఎం జగన్!

**మన దునియా,అమరావతి:ఆగస్టు 21**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, నేడు హైదరాబాద్ కు బయలుదేరి రాను న్నారు. హైదరాబాద్ పర్యటన తెలంగాణ రాజకీయ వర్గాల్లో నూ, ఆయన అభిమానుల్లోనూ విశేష ఆసక్తిని రేకెత్తిస్తోంది. సీనియర్ ఐపీఎస్ అధికారి పెండ్యాల సీతారామాంజనేయ శర్మ కుమారుడి వివాహ వేడుకకు ఆయన హాజరుకా నున్నారు జగన్ రాకను పురస్కరిం చుకుని ఆయన అభిమానులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక నాయ కులు నగరంలో అడుగడుగునా ఘన స్వాగత ఏర్పాట్లు చేశారు. శేరిలింగం పల్లికి చెందిన బీఆర్ఎస్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆధ్వర్యం లో బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి జలవిహార్ వరకు ప్రధాన మార్గా ల్లో భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు వెలిశాయి.ఈ స్వాగత ఏర్పాట్ల లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది, వైఎస్ జగన్‌తో పాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కార్యనిర్వా హక అధ్యక్షుడు కేటీఆర్,చిత్రాలను ఒకే కటౌట్‌లో పొందు పరచడం. ధీరుడు వైఎస్ జగన్‌కు స్వాగతం వజ్రం ఎక్కడ ఉన్నా మెరుస్తుంది' అనే ఆకట్టుకునే నినాదాలతో కూడిన ఈ బ్యానర్లు నగరం లో వెలిసి రాజకీయ వర్గాల్లో సరికొత్త చర్చకు తెరలేపాయి. గతంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న రాజకీయ సంబంధా లు, సమీకరణాలను ప్రతిబింబించేలా ఈ కటౌట్లు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తు న్నారు. బేగంపేట, పంజాగుట్ట, రాజ్‌భవన్ రోడ్డు, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో ఈ భారీ ఫ్లెక్సీలు అటుగా



వెళ్లే బాటసారులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

# మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనిపించారు






**జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో విజయం సాధించిన విద్యార్థినిలకు ప్రిన్సిపల్ డాక్టర్ సి.శోభారాణి అభినందించారు**

**నిజామాబాద్ జిల్లా మన దునియా: ప్రతినిధి:**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల(మర్కల్ )కామారెడ్డి కి చెందిన విద్యార్థులు కామారెడ్డి డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారిచే నిర్వహించబడిన అథ్లెటిక్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎం . బి ఏ 1వ సంవత్సరం, యు -18, షాట్‌పుట్ లో రజత పతకం. స్వప్న- బి సి ఓ ఎం సి ఎ 1వ సంవత్సరం, యు -18, జావెలిన్ త్రో లో కాంస్య పతకం. వా. సంజీవని, ఎంపీసీ ఎస్ 2వ సంవత్సరం, యు -20, 100 మీటర్ల పరుగులో స్వర్ణ పతకం. కె . దివ్య, ఎం ఎస్ డి ఎస్ 3వ సంవత్సరం, యు -20, 100 మీటర్ల పరుగులో రజత పతకం సిహెచ్ . శిరీష, బి ఎస్ సి ఆనర్స్ 3వ సంవత్సరం, యు -20, 400 మీటర్ల పరుగులో రజత పతకం సిహెచ్. వైష్ణవి, ఎం ఎస్ డి ఎస్ 3వ సంవత్సరం, యు -20, డిస్కస్ త్రో లో స్వర్ణ పతకం. ఎం . సరిత, బి ఎ 2వ సంవత్సరం, యు -20, లో రజత పతకం.బి . నవ్యశ్రీ, బి ఎ 2వ సంవత్సరం, యు -20, జావెలిన్ త్రో లో స్వర్ణ పతకం. ఎం . గోపిక, ఎం బి జెడ్ సి 2వ సంవత్సరం, యు -20, జావెలిన్ త్రో లో రజత పతకం బి . ప్రహర్ష, బి ఎ 2వ సంవత్సరం, యు -20, లాంగ్ జంప్ లో స్వర్ణ పతకం.టి . అరుణ, బి ఏ 2వ సంవత్సరం, యు -20, షాట్‌పుట్ లో కాంస్య పతకం. మొత్తం స్వర్ణ పతకాలు -4,రజత పతకాలు -4,కాంస్య పతకాలు -3. మొత్తంగా 11 పతకాలు సాధించి సత్తా చాటారు.మరియు ముగ్గురు విద్యార్థినిలు . సిహెచ్ .వైష్ణవి,బి .నవ్యశ్రీ, టి . సంజీవని స్టేట్ లెవల్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ విధమైన ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి,ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
ఆగస్టు । శనివారం । 22 । 2026



# ఫోన్ పోయిందని నిర్లక్ష్యం.. ఖాతాలోంచి రూ.2.21 లక్షలు మాయం







**నిజామాబాద్ జిల్లామన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలోని ఫోన్ ఖాతాలో నుంచి రూపాయలు 2.21 లక్షలు మాయం. పోయిందని నిర్లక్ష్యంస్మార్ట్‌ఫోన్ పోగొట్టుకున్న ఓ వ్యక్తి నిర్లక్ష్యంతో సైబర్ కేటుగాళ్లు అతని బ్యాంకు ఖాతాను ఖాళీ చేశారు. ఫోన్ పోయిన పది రోజుల తర్వాత సిమ్‌ను మరో స్మార్ట్‌ఫోన్‌లో వేసి ఫోన్‌పే, గూగుల్‌పే యాప్‌లను యాక్టివేట్ చేయగా.. అప్పటికే ఖాతా నుంచి రూ.2,21,995 మాయమైనట్లు గుర్తించాడు. అప్రమత్తమైన బాధితుడు వెంటనే 1930కు ఫిర్యాదు చేయడంతో రూ.1,51,743ను హోల్డ్ చేయగలిగారు.

**గత నెలలో మొబైల్? పోగొట్టుకుని..**

నిజామాబాద్? జిల్లా నందిపేట ఎస్సై వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నవీపేట మండలానికి చెందిన ఓ వ్యక్తి జులైలో నందిపేటలో తన స్మార్ట్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. వెంటనే కొత్త సిమ్ కార్డు తీసుకుని దాన్ని సాధారణ ఫోన్‌లో వినియోగించాడు.సుమారు పది రోజుల తర్వాత అదే సిమ్‌ను మరో స్మార్ట్‌ఫోన్‌లో వేసుకుని ఫోన్‌పే, గూగుల్‌పేలను యాక్టివేట్ చేసుకునే సమయంలో తన బ్యాంకు ఖాతా నుంచి తనకు తెలియకుండానే రూ.2,21,995 డెబిట్ అయినట్లు గుర్తించాడు.

**నిబంధనలు బేఖాతరు.. స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులపై కొరడా**

దీంతో వెంటనే సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. సైబర్ నేరగాళ్లు బదిలీ చేసిన మొత్తంలో రూ.1,51,743ను హోల్డ్ చేయగలిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తెలియని లింక్.. ఒక్క క్లిక్‌తో ముప్పు

ఈ ఘటన నేపథ్యంలో ఎస్సై వినయ్‌కుమార్ ప్రజలను అప్రమత్తం చేశారు. తెలియని నంబర్ల నుంచి మాత్రమే కాకుండా, తెలిసిన నంబర్ల నుంచి వచ్చినప్పటికీ కొత్తగా వచ్చే అనుమానాస్పద లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని సూచించారు.

# ఇంచార్జ్ తహసిల్దార్లుగా జూనియర్స్

**2017 బ్యాచ్ గాకుండా 2021 వారికి డివిజను ఒకరు ముగ్గురు జూనియర్లే ఆవేదనలో సీనియర్లు**

**రెవెన్యూ మతలబు ఏంటో..? చేసే కేంద్రానికి మరొకరు**

**నిజామాబాద్, జిల్లా మన దునియా ప్రతినిధి:**

జిల్లాలోని రెవిన్యూ శాఖలో సీనియర్లను గాదని జూనియర్లకు బాధ్యతలు అప్పగించడంపై అంతర్గతంగా ముసలం రాజుకుంటున్నట్లు తెలుస్తోంది. మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వహించేందుకు ఉవ్విళ్ళూరుతుంటారు. అవకాశం కోసం చూసినా అదరించేవాళ్ళు లేకపోవడంతో ఎక్కడ పంపిస్తే అక్కడ పని చేయాల్సి వస్తోంది కొందరికి. ఇంకొందరేమో పైరవిలతో పాటు ఒప్పందం చేసుకున్న ప్రకారం అనుకున్న పోస్ట్ లలో కూర్చుంటున్నారు. జిల్లాలో 2017 బ్యాచ్ కు చెందినవారు సుమారు పది మంది వరకు ఉండగా, 2021 బ్యాచ్ వారికి తహసిల్దార్ పోస్టులు కట్టబెట్టడం వెనుక తీతంగాలే నడిచినట్లు రెవిన్యూ వర్గాలు భావిస్తున్నాయి.

**డివిజన్ కు ఒక్కరు:**

జిల్లాలో మూడు డివిజన్ లు ఉండగా, నిజామాబాద్ లో నిజామాబాద్ రూరల్, అర్మూర్ లో నందిపేట్, బోధన్ లో రెంజల్ మండలాల్లో ఉన్న డిప్యూటి తహసిల్దార్లే ఇంచార్జ్ తహసీల్దార్లుగా కొనసాగుతున్నారు. వీళ్ళు పని రాకుండా జాగ్రత్త పడుతూ తమ సీటును కాపాడుకుంటున్నారనే మాటలు వినబడుతున్నాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత సొంత జిల్లాకు వెళ్లాలని ప్రభుత్వం ఆదేశిస్తే, తానూ ఇక్కడే ఉంటానని చెప్పిన డి టి కి నిజామాబాద్ రూరల్ బాధ్యతలు అప్పజెప్పారు. 317 కింద కామారెడ్డి జిల్లాకు వెళ్ళిన ది టి, నిజామాబాద్ జిల్లాకు రెండేళ్ళ ఒప్పందంతో డిప్యుటేషన్ పై వచ్చాడు. నందిపేట్ లో విధుల్లో చేరిన కొన్ని రోజుల నుంచే తానే ఇంచార్జ తహసిల్దార్ అని చెప్పుకొస్తూనే, తన కలను సాకారం చేసుకున్నాడని అ శాఖలోని వారే చర్చించుకుం టున్నారు. రెంజల్ లో ఉన్న తహసిల్దార్ కు లైసనింగ్ ఆఫీసర్ గా నియమించడంతో, స్థానిక దీ టి ఇంచార్జ్ బాధ్యతలను మోస్తున్నాడు.

**ముగ్గురు జూనియర్లే:**



డివిజన్ కు ఒక్కరు మూడు మండలాల్లో కొనసాగుతున్న ఇంచార్జ్ తహసిల్దార్లు 2021 బ్యాచ్ కు చెందిన జూనియర్లు. వీరికన్నా ఐదేళ్ళు సీనియర్లు ఉన్నప్పటికీ, జూనియర్లలోని ఈ ముగ్గురికే ఇంచార్జ్ ఇవ్వడం వెనుక మతలబు ఏంటో అనే ప్రశ్నలు మెదలాడుతున్నాయి. ఇందులో ఒకరు నాయకులతో ముందుగా మాట్లాడుకొని ఇంచార్జ్ తహసిల్దార్ ఇప్పిస్తే మీరు చెప్పిన పనులను చక్కబెడతానని వచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఆవేదనలో సీనియర్లు:**

జిల్లాలో కీలకమైన పోస్ట్ లలో జూనియర్లను నియమించడంతో సీనియర్లు ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తోంది. అ సీటులో కూర్చునే అవకాశం వస్తుందో, రాదో అని వారి సమకాలికులతో ముచ్చటిం చుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో మృత్యువు ఎలా కబలి స్తుందో తెలియదు.. అంతలోపు మండలాధికారి అయ్యే అవకాశాలు రావాలని ఉన్నతాది కారులను వేడుకుంటున్నారు. పైరవీలు చేతగాదు, నాయకుల చెంత భజన చేసే అలవాటు లేనందువల్లే తమకు తహసిల్దార్ భాగ్యం కలగట్లేదని 2017 బ్యాచ్ వాళ్ళు ఒకరికొకరు ఓదార్పు. మాటలు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సీనియర్ల మేర ఆలకిస్తారేమో చూడాలి మరి. జిల్లాలో చర్చనీయం సంఘ మారింది..

# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

## ఇంటి నిర్మాణ అనుమతికి లంచం ఆరోపణ.. ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి

**ఖానాపూర్ ఆర్సి:మన దునియా:జన్నారం,ఆగస్టు 21:**



ఇంటి నిర్మాణ అనుమతి వ్యవహారంలో లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లింగయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. వరలక్ష్మిని ఏసీబీ అధికారులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. రూ.13 వేల నగదును ఫోన్‌పే ద్వారా మరో వ్యక్తికి బదిలీ చేయించిన వ్యవహారంలో ఆమె ఏసీబీ వలలో చిక్కినట్లు అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ జి. మధు ఆధ్వర్యంలో ఈ దాడి నిర్వహించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. లింగయ్యపల్లి గ్రామానికి చెందిన సందేవేణి తిరుపతి ఇంటి నిర్మాణ అనుమతి కోసం పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి రూ.15 వేలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచన మేరకు రూ.13 వేలను కార్యదర్శి సూచించిన మరో వ్యక్తికి ఫోన్‌పే ద్వారా బదిలీ చేసినట్లు తెలిపారు.అనంతరం ఏసీబీ అధికారులు లింగయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకుని సంబంధిత రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ మధు వెల్లడించారు. నిందితురాలిని కరీంనగర్ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.ఈ వ్యవహారంలో డబ్బులు స్వీకరించిన వ్యక్తి మరో గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గుర్తించినట్లు సమాచారం. ఇంటి నిర్మాణ అనుమతి కోసం లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ చర్యలు తీసుకోవడం జన్నారం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## నిరాశ్రయుడికి అండగా పీసీఆర్ ఫౌండేషన్

**మానవత్వాన్ని చాటిన ముడుగు ప్రవీణ్**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జన్నారం ,ఆగస్టు 21:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ పట్టణంలో మతిస్థిమితం కోల్పోయి నిరాశ్రయుడిగా జీవిస్తున్న ఓ వ్యక్తికి పీసీఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మానవత్వంతో అండగా నిలిచారు. సదరు వ్యక్తికి గుండు తీయించి, నూతన వస్త్రాలు అందించి, ఆహారం పెట్టి ఆదరించారు.ఈ సందర్భంగా ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ.. సమాజంలో నిరాశ్రయులు, నిరుపేదలు, ఆపదలో ఉన్న వారికి చేయూత అందించడమే తమ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ఆపన్నులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో పూర్ణచంద్రరావు ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్‌కుమార్, మున్వర్ అలీ ఖాన్, కొత్త శ్రీను, ఉత్తూరి శ్రీనివాస్, కానగంటి దేవయ్య, బెడద గోపాల్, గోలి చందు, నరేంద్రుల రమేష్, బాదావత్ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు."మనిషికి చేసే సేవే మాధవునికి చేసే సేవ" అనే సందేశాన్ని చాటుతూ పీసీఆర్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ మానవతా కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది.






మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం



# భారత్‌తో రెండో టెస్టుకు శ్రీలంక జట్టులో భారీ మార్పులు.. ఐదుగురిపై వేటు!

**గాయం కారణంగా చండిమాల్ దూరం.. మరో నలుగురు ఆటగాళ్లపై వేటు**

**ఆల్ రౌండర్ సహన్ అరాచ్చిగే, బ్యాటర్ కమిల్ మిషారాలకు జట్టులో చోటు**

**భారత్–ఏ, లంక ప్రీమియర్ లీగ్‌లో రాణించడంతో యువ ఆటగాళ్లకు అవకాశం**



భారత్‌తో జరిగిన తొలి టెస్టులో ఘోర పరాజయం చవిచూసిన శ్రీలంక, రెండో టెస్టు కోసం తమ జట్టులో భారీ మార్పులు చేసింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టుతో ఆదివారం కొలంబోలో ప్రారంభంకానున్న చివరి టెస్టు కోసం 14 మంది సభ్యులతో కూడిన జట్టును శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) ప్రకటించింది. ఈ జట్టు నుంచి ఐదుగురు ఆటగాళ్లను తప్పించి, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్న ఇద్దరు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. ఆల్ రౌండర్ సహన్ అరాచ్చిగే, బ్యాటర్ కమిల్ మిషారాలు తొలిసారిగా టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నారు.గాలేలో జరిగిన తొలి టెస్టులో గాయపడిన సీనియర్ ఆటగాడు దినేశ్ చండిమాల్ రెండో టెస్టుకు దూరమయ్యాడు. అతని స్థానంలో కాంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అరంగేట్రం చేసిన పసిందు సూరియబండార, తాను ఆడిన ఏకైక ఇన్నింగ్స్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరగడంతో అతనిపైనా సెలక్టర్లు వేటు వేశారు. వీరితో పాటు ఓపెనర్ నిషాన్ మదుష్క, బౌలింగ్ ఆల్ రౌండర్ రమేశ్ మెండిస్, ఫాస్ట్ బౌలర్ దిల్షాన్ మదుష్కలను కూడా జట్టు నుంచి తప్పించారు.ఇటీవల భారత్–ఏ జట్టుతో జరిగిన అనధికారిక టెస్టు సిరీస్‌లో శ్రీలంక–ఏ జట్టుకు నాయకత్వం వహించి అద్భుత ప్రదర్శన చేసిన సహన్ అరాచ్చిగేకు సెలక్టర్ల నుంచి పిలుపు అందింది. ఆ సిరీస్‌లో అతను రెండో మ్యాచ్‌లో 127 పరుగులు, తొలి మ్యాచ్‌లో 72 పరుగులు సాధించాడు. మొత్తం రెండు మ్యాచ్‌లలో 209 పరుగులతో తన జట్టు తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మరోవైపు, బ్యాటర్ కమిల్ మిషారా కూడా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల ముగిసిన లంక ప్రీమియర్ లీగ్ (ఎల్‌పీఎల్) 2026 సీజన్‌లో 9 ఇన్నింగ్స్‌లలో 411 పరుగులు చేసి సత్తా చాటాడు. ఇందులో గాలే గ్యాలంట్స్‌పై సాధించిన సెంచరీ కూడా ఉంది. అంతేగాక మేజర్ క్లబ్స్ టీ20 టోర్నీలో గురువారం కేవలం 72 బంతుల్లో 145 పరుగులు బాది తన విధ్వంసకర ఫామ్‌ను చాటుకున్నాడు. భారత్, శ్రీలంక మధ్య జరిగిన తొలి టెస్టులో టీమిండియా 165 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో భారత బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (167) సెంచరీతో కదం తొక్కగా, ఎడమచేతి వాటం స్పిన్నర్ మానవ్ సుతార్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 10 వికెట్లు పడగొట్టి లంక పతనాన్ని శాసించాడు. ఈ నేపథ్యంలో సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో శ్రీలంక పటిష్ఠమైన జట్టుతో బరిలోకి దిగుతోంది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు ఆగస్టు 23న ప్రారంభం కానుంది.

రెండో టెస్టుకు 14 మంది సభ్యులతో శ్రీలంక జట్టు ఇదే..

లహిరు ఉదార, కమిల్ మిషారా, పసిందు సూరియబండార, కమిందు మెండిస్ (వైస్ కెప్టెన్), ధనంజయ డి సిల్వా (కెప్టెన్), సహన్ అరాచ్చిగే, సోనాల్ దినుష, నిరోషన్ డిక్వెల్లా, కేశార నువంత, ప్రభాత్ జయసూర్య, మిలన్ రత్నాయకే, లహిరు కుమార, అశిత ఫెర్నాండో, విశ్వ ఫెర్నాండో.

# టీమిండియా–ఆఫ్ఘనిస్థాన్ టీ20 సిరీస్ తేదీలు మారే అవకాశం!



భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ తేదీలను మార్చే విషయమై ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ), భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో చర్చలు జరుపుతోంది. గణేశ్ చతుర్థి పండుగను దృష్టిలో ఉంచుకుని, ప్రేక్షకుల హాజరుతో పాటు టెలివిజన్ వీక్షకుల సంఖ్యను పెంచుకునే వ్యూహంతో ఏసీబీ ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది.వాస్తవానికి ఈ సిరీస్‌ను సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఏసీబీ ఇప్పుడు ఈ తేదీలను సెప్టెంబర్ 11, 13, 14గా మార్చాలని కోరుతోంది. ఈ సిరీస్‌కు ఆఫ్ఘనిస్థాన్ ఆతిథ్యం ఇస్తుండగా, వారికి సొంతగడ్డపై అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించేందుకు మైదానాలు లేకపోవడంతో భారత్‌నే వేదికగా ఎంచుకుంది.“ఈ విషయంపై ఏసీబీ, బీసీసీఐతో చర్చిస్తోంది. సోమవారం నాటికి అధికారికంగా ఆమోదం లభించవచ్చు. సెప్టెంబర్ 14న ఒక మ్యాచ్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంది” అని సిరీస్ ప్రసార హక్కులు పొందిన ఐటీడబ్ల్యూ యూనివర్స్ సహ–వ్యవస్థాపకుడు భైరవ్ శాంత్ శుక్రవారం మీడియాకు తెలిపారు.మరోవైపు, ఈ మార్పుల గురించి తమకు ముందుగా ఎలాంటి సమాచారం లేదని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అధికారి ఒకరు తెలిపారు. అయితే, షెడ్యూల్ మార్పుపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ఏసీబీదేనని బీసీసీఐ స్పష్టం చేసింది. “ఇది ఆఫ్ఘనిస్తాన్ నిర్ణయం, మాది కాదు. వారు తమ దేశంలో మైదానాలు లేనందున ఇక్కడ సిరీస్ నిర్వహిస్తున్నారు. కాబట్టి తుది నిర్ణయం ఏసీబీ నుంచే వస్తుంది,” అని బీసీసీఐ అధికారి ఒకరు వివరించారు. ఈ టీ20 సిరీస్‌తో ఇరు జట్ల మధ్య మల్టీ–ఫార్మాట్ సిరీస్ పూర్తికానుంది. గత జూన్‌లో జరిగిన వన్–ఆఫ్ టెస్ట్, మూడు వన్డేల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. రాబోయే టీ20 సిరీస్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుండగా, ఫ్యాన్‌కోడ్ స్ట్రీమింగ్ హక్కులను కలిగి ఉంది.

# వరల్డ్ ఛాంపియన్ షిప్ లో పుల్లెల గాయత్రి గోపీచంద్ దూకుడు... పతకం ఖాయం

**ప్రపంచ ఛాంపియన్‌షిప్ సెమీస్‌కు గాయత్రి–ట్రీసా జోడీ**

**15 ఏళ్ల తర్వాత మహిళల డబుల్స్‌లో భారత్‌కు పతకం ఖాయం**

**క్వార్టర్స్‌లో చైనా జోడీపై హోరాహోరీ పోరులో గెలిచిన భారత ద్వయం**

**2011లో చివరిసారి పతకం సాధించిన గుత్తా జ్వాల–అశ్విని పొన్నప్ప**

భారత బ్యాడ్మింటన్ రంగంలో ఒకటిన్నర దశాబ్ద కాలంగా సాగుతున్న నిరీక్షణకు తెరపడింది. యువ క్రీడాకారిణులు గాయత్రి గోపీచంద్ – ట్రీసా జాలీ ద్వయం ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పతకాన్ని ఖాయం చేసుకుంది. మహిళల డబుల్స్ విభాగంలో సెమీ ఫైనల్స్‌కు చేరుకోవడం ద్వారా వీరు ఈ చారిత్రక ఘనతను సొంతం చేసుకున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన క్వార్టర్ ఫైనల్ పోరులో గాయత్రి – ట్రీసా జోడీ, చైనాకు చెందిన జియా యిఫాన్ – జాంగ్ షుక్సియాన్ జంటపై అద్భుత విజయం సాధించింది. తొలి గేమ్‌ను 16–21 తేడాతో కోల్పోయినప్పటికీ, భారత ద్వయం అసాధారణ రీతిలో పుంజుకుంది. ఆ తర్వాత రెండు గేమ్‌లను 21–15, 21–13 స్కోరుతో వరుసగా కైవసం చేసుకుని మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో సెమీస్‌లో అడుగుపెట్టిన భారత జోడీ, కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంది.ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్ విభాగంలో భారత క్రీడాకారిణులు పతకం సాధించడం గత 15 ఏళ్లలో ఇదే తొలిసారి. చివరగా 2011లో గుత్తా జ్వాల – అశ్విని పొన్నప్ప జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఇటీవలే ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డుకు ఎంపికైన గాయత్రి, ట్రీసాతో కలిసి బరిలోకి దిగి అంచనాలకు తగ్గట్టుగా రాణించింది. ఒకవేళ సెమీ ఫైనల్‌లోనూ విజయం సాధిస్తే, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళల డబుల్స్ జోడీగా వీరు సరికొత్త చరిత్ర సృష్టిస్తారు.



# తొలి టెస్టు విజయం తర్వాత.. టీమిండియాకు ప్రత్యేక విందు

**రెండో టెస్టుకు ముందు భారత, శ్రీలంక క్రికెట్ జట్లకు ఆతిథ్యం**

**కొలంబోలోని ఇండియా హౌస్‌లో విందు ఏర్పాటు చేసిన హైకమిషనర్ సంతోష్ ఝా**

**తొలి టెస్టులో 165 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం**

**ఎల్లుండి నుంచి ప్రారంభం కానున్న రెండో టెస్టుపై ఇరుజట్ల దృష్టి**

శ్రీలంక పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టుకు కొలంబోలో ఘనమైన ఆతిథ్యం లభించింది. పర్యటనలో భాగంగా శ్రీలంకతో జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు ముందు, శ్రీలంకలోని భారత హైకమిషనర్ సంతోష్ ఝా ఇరు దేశాల జట్లకు విందు ఏర్పాటు చేశారు. కొలంబోలోని ఇండియా హౌస్‌లో నిన్న రాత్రి ఈ కార్యక్రమం జరిగింది. రెండో టెస్టుకు సన్నద్ధమవుతున్న భారత, శ్రీలంక ఆటగాళ్లు ఈ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గురించి బీసీసీఐ తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసింది. “కొలంబోలో ఇదొక చిరస్మరణీయ సాయంత్రం! రెండో టెస్టుకు ముందు శ్రీలంకలో భారత హైకమిషనర్ సంతోష్ ఝా, టీమిండియాకు ఇండియా హౌస్‌లో ఆతిథ్యం ఇచ్చారు” అని పేర్కొంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను కూడా పంచుకుంది.భారత హైకమిషనర్ సంతోష్ ఝా కూడా ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు. “టీమిండియాకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా శ్రీలంకలో పర్యటిస్తున్న టీమిండియా, శ్రీలంక జట్లకు ఆతిథ్యం ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఇరు దేశాలను కలిపి ఉంచే క్రికెట్, భారత్–శ్రీలంక మధ్య ఉన్న చిరకాల బంధాన్ని మరింత బలోపేతం చేస్తూనే ఉంది” అని ఆయన తన 'ఎక్స్' పోస్టులో తెలిపారు.

సిరీస్‌లో భారత్ ఆధిక్యం

ప్రస్తుతం రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ 1–0 ఆధిక్యంలో ఉంది. గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో శ్రీలంకపై 165 పరుగుల భారీ తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఇక, ఇరు జట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ ఈ నెల 23 నుంచి 27 వరకు కొలంబోలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలని శ్రీలంక పట్టుదలతో ఉండగా, విజయాన్ని కొనసాగించి సిరీస్ కైవసం చేసుకోవాలని, తద్వారా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో తమ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలని భారత్ చూస్తోంది.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## 'స్పిరిట్'లో దీపిక 10 శాతం లాభం అడిగారా? సందీప్ వంగా సోదరుడి సంచలన ఆరోపణలు





ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న స్పిరిట్ సినిమా నుంచి దీపికా పదుకొణె తప్పుకోవడం ఇప్పటికే పెద్ద చర్చకు దారితీసింది. తాజాగా ఈ వివాదంపై సందీప్ రెడ్డి వంగా సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా చేసిన వ్యాఖ్యలు మరింత సంచలనంగా మారాయి. దీపిక రెమ్యునరేషన్, పని గంటలతో పాటు సినిమా లాభాల్లో వాటా కూడా అడిగారని ఆయన ఆరోపించారు.ప్రణయ్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. దీపికా పదుకొణె సినిమా లాభాల్లో 10 శాతం వాటా కోరారని చెప్పారు. ఆమె ఏదైనా డిమాండ్ చేయవచ్చని, అయితే సినిమా బడ్జెట్‌కు ఆ డిమాండ్ సరిపోవాలని అన్నారు. ఆర్థికంగా లెక్కలు సరిపోకపోవడంతో ఇతర ఆప్షన్ల కోసం వెతికామని తెలిపారు.దీపికతో సందీప్ సుమారు 18 నెలల పాటు మాట్లాడారని ప్రణయ్ తెలిపారు. సినిమా కథ, పాత్రకు సంబంధించిన వివరాలను ఆమెతో చర్చించామని చెప్పారు. అయితే తమ మధ్య అంతర్గతంగా జరిగిన చర్చలు బయటకు వెళ్లడంతో తాము అసంతృప్తికి గురయ్యామని ప్రణయ్ ఆరోపించారు.దీపికను మార్చడానికి ప్రధాన కారణాల్లో రెమ్యునరేషన్, పని వేళలు ఉన్నాయని ప్రణయ్ చెప్పారు. ఇది కేవలం అదనంగా రూ.5-6 కోట్లు అడిగిన వ్యవహారం కాదని స్పష్టం చేశారు.ఈ వివాదం సమయంలో సందీప్ రెడ్డి వంగా కూడా 'ఎక్స్'లో ఓ పోస్ట్ చేశారు. పేరు చెప్పకుండా ఓ నటిని ఉద్దేశిస్తూ.. కథను నమ్మకంతో చెప్పిన తర్వాత ఆ వివరాలు బయటకు చెప్పడం సరికాదని అన్నారు.తన కథను బయటకు చెప్పడం, యువ నటిని కించపరచడం వంటి చర్యలను ఆయన ప్రశ్నించారు. "ఇదేనా మీ ఫెమినిజం?" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.స్పిరిట్ నుంచి తప్పుకోవడానికి ముందు దీపిక 8 గంటలు మాత్రమే పనిచేస్తానని కోరినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై గతంలో ఆమె స్పందిస్తూ.. తాను అడిగింది అన్యాయమైన డిమాండ్ కాదని చెప్పారు.మహిళా నటిగా మాత్రమే కాకుండా, చాలా మంది పురుష నటులు కూడా ఏళ్లుగా 8 గంటల షిఫ్ట్‌లో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.దీపిక స్థానంలో త్రిప్తి డిమ్రీని హీరోయిన్‌గా తీసుకున్నారు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న స్పిరిట్ 2027 మార్చిలో విడుదల కానుంది.

# రేపు చెన్నైలో షావుకారు జానకి అంత్యక్రియలు

**94 ఏళ్ల వయస్సులో పద్మశ్రీ షావుకారు జానకి కన్నుమూత**

**చెన్నైలో శనివారం మధ్యాహ్నం జరగనున్న అంత్యక్రియలు**

**ఏడు దశాబ్దాల కెరీర్‌లో 400కు పైగా చిత్రాల్లో నటించిన జానకి**

ప్రముఖ సీనియర్ నటి, పద్మశ్రీ పురస్కార గ్రహీత షావుకారు జానకి (94) అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం చెన్నైలోని బెసెంట్ నగర్ శ్మశానవాటికలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. శనివారం ఉదయం నుంచి అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఆమె భౌతికకాయాన్ని నివాసంలో ఉంచి, మధ్యాహ్నం అనంతరం అంతిమ సంస్కారాలను పూర్తి చేయనున్నారు.వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చెన్నైలోని తన నివాసంలో శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. 1931 డిసెంబర్ 12న జన్మించిన ఆమె అసలు పేరు శంకరమంచి జానకి. 'షావుకారు' చిత్రంతో వెండితెరకు పరిచయమైన ఆమెకు, ఆ సినిమా పేరే ఇంటిపేరుగా స్థిరపడిపోయింది. దాదాపు ఏడు దశాబ్దాల సుదీర్ఘ సినీ ప్రస్థానంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో 400కు పైగా చిత్రాల్లో నటించి ఆమె తనదైన ముద్ర వేశారు. జానకి మృతి పట్ల చిరంజీవి, కమల్ హాసన్, జూనియర్ ఎన్టీఆర్, విష్ణు మంచు వంటి పలువురు సినీ ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆమెకు ముగ్గురు సంతానం, నలుగురు మనుమలు, నలుగురు మునిమనుమలు ఉన్నారు.



# 'ఇరుముడి'లో రవితేజ కూతురు ఎవరు?.. ఆ చిన్నారి బ్యాక్‌గ్రౌండ్ ఇదే!

మాస్ మహారాజా రవితేజ హీరోగా, శివ నిర్వాణ దర్శకత్వంలో వచ్చిన 'ఇరుముడి' సినిమా ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన తెచ్చుకుంది. ఈ చిత్రంలో కథానాయకుడి నటనతో పాటు మరొకరి గురించి ప్రేక్షకులు ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. ఆమే రవితేజ కూతురు 'మణికంఠ' పాత్రలో కనిపించిన బేబీ నక్షత్ర. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, సహజమైన నటనతో ఈ చిన్నారి అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఈ పాప ఎవరు, ఆమె నేపథ్యం ఏంటి అని నెటిజన్లు వెతకడం ప్రారంభించారు.

ఇన్‌స్టా రీల్స్ తెచ్చిన అవకాశం

కేరళలోని కన్నూర్ ప్రాంతానికి చెందిన నక్షత్ర ప్రస్తుతం ఏడో తరగతి చదువుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో తాను చేసే రీల్స్ చూసిన దర్శకుడు శివ నిర్వాణ 'ఇరుముడి' సినిమా కోసం తనను ఎంపిక చేశారని నక్షత్ర ఆనందంగా చెప్పింది. సెట్స్‌లో రవితేజ, ప్రియా భవానీ శంకర్‌లు తనతో చాలా స్నేహపూర్వకంగా ఉండేవారని, వారి ప్రోత్సాహంతో ఎలాంటి ఒత్తిడి లేకుండా షూటింగ్ పూర్తి చేశానని తెలిపింది. ఈ సినిమాకు మరో విశేషం ఏంటంటే.. మాతృభాష కాకపోయినా, తెలుగు నేర్చుకుని తన పాత్రకు తానే స్వయంగా డబ్బింగ్ చెప్పుకోవడం.

చిన్న వయసులోనే పెద్ద స్టార్లతో..

నక్షత్రకు ఇది తొలి తెలుగు సినిమానే అయినా, నటనలో మంచి అనుభవం ఉంది. చిన్నప్పటి నుంచి పలు కమర్షియల్ యాడ్స్‌లో నటించి గుర్తింపు పొందింది. ఆ తర్వాత సినిమాల్లోకి అడుగుపెట్టింది. ఇప్పటివరకు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కలిపి ఆరు సినిమాల్లో నటించింది. మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, కన్నడ కరుణడ చక్రవర్తి శివరాజ్ కుమార్ వంటి అగ్ర కథానాయకులతో కలిసి పనిచేయడం తన అదృష్టమని పేర్కొంది.సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన 'సీలేరు' ప్రాంతం అచ్చం కేరళను తలపించిందని తన అనుభవాలను పంచుకుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో చదువు, సినిమాలను బ్యాలెన్స్ చేస్తున్నట్లు చెప్పింది. మైత్రీ మూవీ మేకర్స్ వంటి పెద్ద బ్యానర్‌లో తొలి తెలుగు సినిమా చేసే అవకాశం రావడంపై సంతోషం వ్యక్తం చేసిన నక్షత్ర, భవిష్యత్తులో మరిన్ని మంచి ప్రాజెక్టులు చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపింది.










# రజనీకాంత్ 'జైలర్ 2' నుంచి ఫస్ట్ సింగిల్.. 'అల బొలెలో' సాంగ్ ఇదిగో.. పూర్ణ స్టెప్పులు అదుర్స్!

సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా, చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ ఈ సినిమా నుంచి తొలి పాట 'అల బొలెలో'ను శుక్రవారం విడుదల చేసి అభిమానులకు పండగలాంటి వార్త చెప్పింది.యువ సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ స్వరపరిచిన ఈ ఫుట్ ట్యాపింగ్ నంబర్‌ను ఆయనే స్వయంగా ఆలపించడం విశేషం. దర్శకుడు అరుణ్‌రాజా కామరాజ్ దీనికి సాహిత్యం అందించారు. అయితే, ఈ పాటలో సంగీతం, సాహిత్యం కంటే ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ సమకూర్చిన స్టెప్పులు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా నటి పూర్ణ (షామ్నా కాసిం) తన అద్భుతమైన డ్యాన్స్‌తో, హావభావాలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఆమె డ్యాన్స్ పాటకు ప్రత్యేక కళను తెచ్చిపెట్టింది.ఈ చిత్రంలో భాగం కావడంపై నటి పూర్ణ ఇటీవల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "'జైలర్ 2' లాంటి భారీ చిత్రంలో నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఇది ఒక కల నిజమైనట్లుంది" అంటూ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు రజినీకాంత్, దర్శకుడు నెల్సన్, అనిరుధ్, జానీ మాస్టర్‌తో పాటు చిత్ర బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఈ చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. గతంలో విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ టీజర్‌లో నటుడు వినాయకన్ చెప్పిన డైలాగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. "నన్ను చంపి నువ్వు ప్రశాంతంగా ఉండలేవు. నా వెనుక పెద్ద ప్రపంచం ఉంది జైలర్!" అంటూ ఆయన చెప్పే డైలాగ్, ఆ తర్వాత రజినీకాంత్ స్టైలిష్ ఎంట్రీ సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే 'జైలర్ 2' షూటింగ్ పూర్తయినట్లు చిత్ర యూనిట్ ప్రకటించగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com